**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.20-07-2018.**

# కర్రతో దాడి చేసిన కేసులో నిందితురాలికి రూ.10 వేలు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో 2013వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.506/2013 సెక్షన్ 324, 323 ఐ.పి.సి** కేసులో నిందితురాలైన విజయవాడ, గుణదల, గంగిరెద్దుల దిబ్బకు చెందన తమ్మిశెట్టి మరియమ్మ(43)లకు ఈ రోజు అనగా ది.20.07.2018న 1వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్టేట్ కోర్టు వారు నిందితురాలిపై నేరం ఋజువైనందున రూ.10,000/- జరిమాన విధించగా, అది చెల్లించని ఎడల ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష విదించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, గుణదల, గంగిరెద్దుల దిబ్బలో నివాసం ఉంటున్న తమ్మిశెట్టి వెంకటేశ్వర రావు(41) తన ఇంటిలో ఉండగా సదరు ఇంటిపై సివిల్ కోర్టులో స్థల వివాద జరుగుతుండగా, పై నిందితురాలు తనతో కొంత మందిని ఒన్‌టౌన్ నుండి తీసుకుని తన ఇంటికి వచ్చి వెంకటేశ్వర రావును తన భార్యను, తన కూతురుని కర్రలతో కొట్టగా వారి ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వగా వారు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆదారంగా మాచవరం పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ పి.ఇజ్రా గారు కేసు నమోదు చేయగా ఎస్.ఐ శ్రీ పి.కృష్ణా గారు దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితురాలైన విజయవాడ, గుణదల, గంగిరెద్దుల దిబ్బకు చెందిన తమ్మిశెట్టి మరియమ్మ(43)పై కేసు నిరూపించ బడటంతో, 1వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్టేట్ కోర్టు జడ్జి శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ఈ రోజు అనగా ది.20.07.2018న నిందితురాలికి రూ.10,000/- జరిమాన విధించగా, అది చెల్లించని ఎడల ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష విదించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ సి.హెచ్.వి.వంశీధర్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 9 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---